## క్లుప్తంగా

### ప్రభుత్వ పనుల పరిశీలన



సిరికొండ : మండలంలోని పోత్నూర్‌లో కేంద్ర సెక్రటేరియట్ సెక్షన్ అధికారులు ఆదివారం పర్యటించారు. నర్సరీ, పల్లె ప్రకృతి వనం, వైకుంఠధామం, డంపింగ్ యార్డులను పరిశీలించారు. సర్పంచ్ మంజుల వారికి వాటి పనితీరును, ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న సేవలను వివరించారు. ఉపసర్పంచ్ మహేష్, ఫీల్డ్ అసిస్టెంట్ రంజిత్‌రెడ్డి, కారోబార్ లింబారెడ్డి ఉన్నారు.

### తొర్లికొండ హాస్టల్..



జక్రాన్‌పల్లి : మండలంలోని తొర్లికొండలో గల సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహాన్ని జిల్లా ఏఎస్‌డబ్ల్యూవో రాజగంగారాం ఆదివారం పరిశీలించారు. హాస్టల్‌లోని వసతులను తనిఖీ చేశారు. విద్యార్థులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని వార్డెన్‌కు సూచించారు.

### 'చంద్రబాబుకు మాలల శాపం తగిలింది'

నిజామాబాద్‌నాగారం : మాలమాదిగలు ఏళ్ల తరబడి అంబేడ్కర్ సంఘం పేరుతో కలిసి ఉండగా వర్గీకరణ పేరుతో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు చిచ్చు పెట్టారని మాలమహానాడు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎడ్ల నాగరాజు అన్నారు. మాలల శాపం తగిలి చంద్రబాబు జైలుకు వెళ్లారని ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

### మాదిగలను ఓట్ల కోసమే వాడుకుంటున్నారు




నిజామాబాద్‌నాగారం : వర్గీకరణ పేరుతో మభ్యపెడుతూ మాదిగలను రాజకీయ పార్టీలు వాడుకుంటున్నాయని అర్బన్ మాదిగ సంక్షేమ సంఘం కన్వీనర్ సిద్దిరాములు అన్నారు. ఆదివారం ఆయన ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడారు. రాజకీయ, ఉద్యోగ, ఉపాధి, సంక్షేమ పథకాల్లో మాదిగలకు రెండు శాతం కూడా లబ్ధి జరగడం లేదన్నారు. ప్రభుత్వాలు స్పందించి ఎస్సీ వర్గీకరణ చేపట్టాలని కోరారు. మాల సోదరులు సైతం సహకరించాలన్నారు. కో ఆర్డినేటర్ సుధాకర్, కోకన్వీనర్ రమేష్, కృష్ణ, రాజ్, చంద్రశేఖర్, నర్సింగ్‌రావు, రమేష్ పాల్గొన్నారు.

### రిటైర్డ్ ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

ఖలీల్‌వాడి : ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి త్వరలో ఛలో హైదరాబాద్ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు డీఎస్డీ రాజు, రీజినల్ సెక్రెటరీ ఎస్ పోశెట్టి, ట్రెజరర్ జి సుదర్శన్ గౌడ్ ప్రకటనలో తెలిపారు. రిటైర్డ్ ఉద్యోగులకు తెల్ల రేషన్ కార్డులు, ఆసరా పెన్షన్లు, సూపర్ లగ్జరీలో ఉచిత ప్రయాణం కల్పించాలని డిమాండ్ చేశారు.

**పెన్షన్ అందించాలి**

ఆర్టీసీలో పనిచేసి రిటైర్డ్ అయిన ఉద్యోగులకు పెన్షన్ అందించాలని రాష్ట్ర కార్యనిర్వాక అధ్యక్షుడు ఆనందం ఒక ప్రకనలో కోరారు. ఆసరా పెన్షన్ ఇచ్చి ఆదుకోవాలని కోరారు.

### గొర్రెల పంపిణీ



కమ్మర్‌పల్లి: మండలంలోని బషీరాబాద్ గ్రామానికి చెందిన యాదవ సంఘ సభ్యులకు ప్రభుత్వం అందించిన గొర్రెలను అధికారులు, ప్రజాప్రతినిధులు ఆదివారం పంపిణీ చేశారు. 16 మందికి గొర్రెల యూనిట్లు అందించారు. జిల్లా మహిళా యాదవ సంఘం అధ్యక్షురాలు మంజుల యాదవ్, సర్పంచ్ అశోక్, పశు వైద్యాధికారి రాజశేఖర్‌రావు, బైకానీ మహేష్, అయ్యప్ప, రాజు తదితరులు పాల్గొన్నారు.

### దేవాంగ సంఘం కార్యవర్గం ఎన్నిక

పెర్కిట్: ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని పెర్కిట్ దేవాంగ సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. దేవాంగ సంఘం అధ్యక్షుడిగా గుండెం రమేష్, ఉపాధ్యక్షులుగా విజయ్, గంగాధర్, కార్యదర్శిగా సుదర్శన్, కోశాధికారిగా హన్మాండ్లు, సభ్యులు గా రమేష్, భూమేశ్వర్, రాజేందర్, వేణు, దేవేందర్, శశి, ప్రశాంత్, సంతోష్, శ్రీనివాస్, ప్రతాప్, మధుకర్, దేవేందర్ ఎన్నికయ్యారు.

# చాకలి ఐలమ్మకు ఘన నివాళి

సాక్షి, నెట్‌వర్క్ : తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ వర్ధంతి ఆదివారం నిర్వహించారు. ఆమె చిత్రపటాలు, విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పలువురు మాట్లాడుతూ ఐలమ్మ ఆశయ సాధనకు కృషి చేయాలన్నారు. దొరలకు, పెత్తందార్లకు వ్యతిరేకంగా పోరాడిన వీర వనిత ఐలమ్మ అని కొనియాడారు.



అడిషనల్ కలెక్టర్ చిత్రామిశ్రా..



నగరంలో నివాళులు అర్పిస్తున్న జెడ్పీ చైర్మన్ విఠల్‌రావు, నాయకులు



జీపీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో..



జక్రాన్‌పల్లిలో ..



సిరికొండ మండలం చిన్నవాల్గోట్‌లో..



సిరికొండ సత్యశోధక్ పాఠశాలలో..




తెయూలో ఎన్ఎస్‌యూఐ నాయకులు



మోపాల్ మండలం మంచిప్పలో..

# కల్వర్టు నిర్మించకుండానే రోడ్డు

జక్రాన్‌పల్లి : మండలంలోని మనోహరాబాద్ గ్రామ శివారులో కల్వర్టు నిర్మాణం చేపట్టకుండానే డబుల్ రోడ్డు వేస్తున్నారు. కల్వర్టు శిథిలావస్థకు చేరింది. రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు ఎగువ ప్రాంతం నుంచి వరద ఉధృతంగా వస్తోంది. ఈ కల్వర్టు నుంచి తక్కువ నీరు బయటకు వెళ్తుండటంతో చుట్టు పక్కల పంట పొలాలు నీట మునుగుతున్నాయి. ఈ మార్గంలో డబుల్ రోడ్డు నిర్మాణం జరుగుతోంది. కానీ కల్వర్టు నిర్మాణం చేపట్టకుండానే రోడ్డు వేస్తున్నారు. సీసీ కల్వర్టు మంజూరైందని, పనులు ప్రారంభానికి సమయం పడుతుందని అధికారులు చెబుతున్నారు. తారు రోడ్డు పూర్తయిన తరువాత మళ్లీ తొలగించి కల్వర్టు నిర్మిస్తే ప్రజాధనం వృథా అవుతుందని ప్రజలు అంటున్నారు. ముందుగా కల్వర్టు నిర్మాణం చేపట్టాలని కోరుతున్నారు.



శిథిలావస్థకు చేరిన కల్వర్టు



కలెక్టరేట్ వద్ద క్షేత్ర పర్యటనలో విద్యార్థులు

### విద్యార్థుల క్షేత్ర పర్యటన

సిరికొండ : మండల కేంద్రంలో గల ప్రతిభ హైస్కూల్‌కు చెందిన విద్యార్థులు ఆదివారం క్షేత్ర పర్యటనకు వెళ్లారు. కలెక్టరేట్ కార్యాలయంలో వివిధ శాఖల కార్యాలయాలను సందర్శించి వాటి పనితీరును, ఆ శాఖల ద్వారా ప్రజలకు అందుతున్న సేవల గురించి తెలుసుకున్నారు. ప్రిన్సిపాల్ హరీశ్, హెచ్ఎం అశోక్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### అయ్యప్ప ఆలయ ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన

వేల్పూర్: వేల్పూర్ అయ్యప్ప ఆలయం వద్ద ధ్వజస్తంభం ప్రతిష్ఠాపనలో ఆదివారం రోడ్లు భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి పాల్గొన్నారు. మంత్రికి అర్చకులు, అయ్యప్పస్వాములు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఆలయంలో నిర్వహించిన పూజా కార్యక్రమాల్లో మంత్రి పాల్గొన్నారు. రమేశ్‌రెడ్డి, నర్సింహానాయుడు పాల్గొన్నారు.



# ఓబీసీల సమస్యలపై లేఖలు

తెయూ(డిచ్‌పల్లి) : ఓబీసీల సమస్యలపై అభిప్రాయాలు తెలపాలని ప్రధాని నరేంద్రమోదీ, సీఎం కేసీఆర్‌తో పాటు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల జాతీయ అధ్యక్షులు, ఆర్ఎస్ఎస్ చీఫ్, ఏబీవీపీ, ఎన్ఎస్‌యూఐ, ఎస్ఎఫ్ఐ తదితర సంఘాలకు తెలంగాణ యూనివర్సిటీ బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ఆదివారం లేఖలు పంపించారు. బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చాదల్ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.. దేశంలో ప్రతి రాజకీయ పార్టీ తాము సామాజిక ఆర్థిక సమానత్వానికి కట్టుబడి ఉన్నామని చెప్తున్నాయన్నారు. కానీ ఆచరణలో ఆయా పార్టీలు వాటిని పాటించడం లేదన్నారు. కుల గణన, జనాభా కనుగుణంగా రిజర్వేషన్లు పెంచడం, రాజకీయంగా, న్యాయపరంగా న్యాయస్థానాలలో ఓబీసీలకు రిజర్వేషన్లు కల్పించడం, జనాభా కనుగుణంగా బడ్జెట్లో కేటాయింపులు, ఓబీసీపై విధించిన క్రిమిలేయర్ విధానం తొలగింపు తదితర అంశాలపై అభిప్రాయాలు తెలుపాలని లేఖల్లో కోరినట్లు తెలిపారు. తెయూ బీసీ విద్యార్థి సంఘం అధ్యక్ష, కార్యదర్శులు నరేష్, కమ్మరి శివ, ప్రకాష్, శివకుమార్, హరికృష్ణ పాల్గొన్నారు.

### ఆలయ నిర్మాణానికి భూమిపూజ



నిజామాబాద్ రూరల్ : మండలంలోని గుండారంలో ఉన్న రామాలయ నిర్మాణం కోసం ఎంపీ అర్వింద్ రూ.మూడు లక్షలు ఆదివారం మంజూరు చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు, ఆలయ కమిటీ పెద్దలు రామాలయ నిర్మాణనికి భూమి పూజ నిర్వహించారు. ఉప సర్పంచ్ శంకర్ రెడ్డి తదితరులున్నారు.

### విజయ్ హై స్కూల్లో మాతృమూర్తుల సమావేశం



నిజామాబాద్‌అర్బన్ : నగరంలో ముబరక్‌నగర్ విజయ్ హైస్కూల్లో ఆదివారం మాతృమూర్తుల సమావేశం, వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించారు. విద్యార్థులు వివిధ ప్రదర్శనలు ప్రదర్శించారు. విద్యార్థుల భవిష్యత్ ప్రణళికలపై తల్లులకు అవగాహన కల్పించారు. పాఠశాల కార్యదర్శి అమృతలత తెలిపారు.

### తెలుగు సాహిత్య పురస్కార గ్రహీతకు సన్మానం

జక్రాన్‌పల్లి : మండలంలోని వివేక్‌నగర్ తండాకు చెందిన తెలుగు సాహిత్య పురస్కార గ్రహీత రమేష్ కార్తీక్ నాయక్‌ను మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ భూపతిరెడ్డి ఘనంగా సన్మానించారు. తండాకు చెందిన రమేష్ కార్తీక్ నాయక్ 'బల్దేర్ బండి' అనే పుస్తకాన్ని రచించారు. ఇందుకుగాను కార్తీక్ తెలుగు సాహిత్య పురస్కారాన్ని అందుకున్నారు. కార్తీక్ రచయితగా రాణించడంపై భూపతిరెడ్డి అభినందించారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చిన్నారెడ్డి, వసంత్‌రావు, బాలయ్య, అరుణ్, మోజీరాం, శ్రీనివాస్, రెడ్యానాయక్ పాల్గొన్నారు.



తెలుగు సాహిత్య పురస్కార గ్రహీత కార్తీక్‌ను సన్మానిస్తున్న మాజీ ఎమ్మెల్సీ భూపతిరెడ్డి



### బోనాలతో నిరసన

నిజామాబాద్‌అర్బన్ : సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులు ఆదివారం బోనాలతో నిరసన తెలిపారు. పాత కలెక్టరేట్ నుంచి ధర్నా చౌక్ వరకు బోనాలతో వెళ్లారు. ప్రభుత్వం స్పందించి తమను రెగ్యులరైజ్ చేయాలని కోరారు.

### మినీ అంగన్‌వాడీలు సమ్మె చేయడం లేదు



మాక్లూర్: ఎలాంటి షరుతులు లేకుండా మినీ అంగన్‌వాడీ ఉపాధ్యాయులను మెయిన్ అగన్‌వాడీలుగా మారుస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయటాన్ని హర్షిస్తున్నట్లు అంగన్‌వాడీల బీఆర్‌టీయూ అనుబంధ సంఘం మండల అధ్యక్షురాలు కవిత పేర్కొన్నారు. తాము సమ్మెలో పాల్గొనటం లేదన్నారు.

### కరపత్రాల ఆవిష్కరణ

బోధన్‌టౌన్: బోధన్‌లోని గ్రంథాలయంలో ఆదివారం ఏఐఎస్ఎఫ్ 30వ జాతీయ మహాసభల కరపత్రాలను ఆవిష్కరించారు. జిల్లా అధ్యక్షురాలు అంజలి మాట్లాడుతూ.. సుదీర్ఘ చరిత్ర కలిగిన విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ అన్నారు. జాతీయ మహాసభలు ఈ నెల 28 నుంచి అక్టోబర్ 1 వరకు బీహార్‌లో జరగనున్నాయని తెలిపారు.



# వేధిస్తోన్న సిబ్బంది కొరత

**ట్రాన్స్‌కో సిరికొండ సెక్షన్‌లో భారీగా ఖాళీలు**

సిరికొండ : విద్యుత్ సరఫరా, సబ్ స్టేషన్ల నిర్వహణలో సిబ్బంది పాత్ర కీలకం. కానీ విద్యుత్ శాఖలో సిబ్బంది కొరత వేధిస్తోంది. ఇద్దరు, ముగ్గురు ఉండాల్సిన చోట ఒక్కరు మాత్రమే ఉండటంతో సరైన సేవలు అందక వినియోగదారులకు ఇబ్బందులు తప్పడం లేదు. తగినంత మంది సిబ్బంది లేక విద్యుత్ సరఫరాలో అంతరాయం నెలకొంటుంది. సిరికొండ ట్రాన్స్‌కో సెక్షన్‌లో భారీగా ఖాళీల కొరత వేధిస్తోంది. ఉన్న సిబ్బందిపై పని భారం పడుతోంది.

సెక్షన్ పరిధిలో వ్యవసాయానికి, గ్రామాలకు సంబంధించి పదహారు వందల ట్రాన్స్‌ఫార్మర్లు ఉన్నాయి. 8 వేలు గృహ, వాణిజ్య సర్వీసు కనెక్షన్లు, 17 వేల వ్యవసాయ కనెక్షన్లు ఉన్నాయి. వీటి నిర్వహణకు సరిపడా సిబ్బంది లేకపోవడంతో ఉన్న సిబ్బందిపై భారం పడుతోంది. 650 కనెక్షన్లకు ఒక సిబ్బంది ఉండాలని ట్రాన్స్‌కో గణాంకాలు చెబుతున్నాయి. సిరికొండ సెక్షన్ పరిధిలో 19 గ్రామాలు ఉన్నాయి. ఒక్కో గ్రామంలో ఒక లైన్‌మన్, ఒక అసిస్టెంట్ లైన్‌మన్, ఒక జూనియర్ లైన్‌మన్ విధులు నిర్వహించాలి. ఒక్కో గ్రామంలో ముగ్గురు ఉండాల్సిన సిబ్బంది స్థానంలో ఒక్కరు మాత్రమే ఉన్నారు. పోత్నూర్, కుర్దుల్‌పేట్, నర్సింగ్‌పల్లి, దుప్య తండా, జంగిలోడి తండా, జగదాంబ తండా, సర్పల్లి తండా జీపీల పరిధిలో ఒక్కరు కూడా సిబ్బంది లేకపోవడం గమనార్హం. మండల కేంద్రంలో ఒక్క జేఎల్ఎం మాత్రమే ఉండటంతో పరిస్థితి దారుణంగా ఉంది. మూడు వేల కనెక్షన్లకు సేవలందించడంలో ఆ ఒక్క జేఎల్ఎంకు తలకు మించిన భారం అవుతోంది. ప్రతి రోజు ఎక్కడో ఒక చోట తీగలు తెగిపోవడం ఇంకా ఏదో సమస్య తలెత్తుతుండటంతో విద్యుత్ సరఫరాలో తీవ్ర అంతరాయం నెలకొంటోంది. తగినంత మంది సిబ్బందిని నియమించి విద్యుత్ సరఫరాలో అంతరాయాన్ని నివారించాలని వినియోగదారులు కోరుతున్నారు.



సిరికొండలోని ట్రాన్స్‌కో కార్యాలయం

### గుడిసెలను తొలగించిన వారిపై చర్యలు తీసుకోవాలి



ఖలీల్‌వాడి : నగరంలోని దక్షిణ మండల పరిధిలో నిరుపేదలు వేసుకున్న గుడిసెలను తొలగించి, అక్రమంగా నిర్మిస్తున్న ప్రహరీని, స్థలాలను సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు మల్యాల గోవర్ధన్ ఆధ్వర్యంలో ఆదివారం పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ సర్వే నెంబర్ 335లో గల 25 గుంటల ప్రభుత్వ భూమిలో పేదలు గుడిసెలు వేసుకొని నివసిస్తుంటే కొందరు కబ్జాకు పాల్పడుతున్నారని ఆరోపించారు. వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బెజుగం సుజాత, కటారి రాములు, నల్వాల నర్సయ్య, ధ్యారంగుల కృష్ణ, షేక్ అబ్దుల్, లావణ్య, సాయికృష్ణ పాల్గొన్నారు.

### కొనసాగుతున్న కాంట్రాక్టు అధ్యాపకుల సమ్మె

తెయూ(డిచ్‌పల్లి) : తమను రెగ్యులరైజ్ చేయాలనే డిమాండ్‌తో తెలంగాణ యూనివర్సిటీ కాంట్రాక్టు అధ్యాపకులు చేపట్టిన సమ్మె ఆదివారం సైతం కొనసాగింది. కాంట్రాక్టు అధ్యాపకులు మాట్లాడుతూ.. రాష్ట్రంలోని 12 యూనివర్సిటీల్లో పని చేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకులను ప్రభుత్వం వెంటనే రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు.

### బంగారం ధరలు (10గ్రాములు)

| | | | |
|---|---|---|---|
| 24 క్యారెట్స్ | 60,900 | వెండి (కిలో) | 76,500 |
| 22 క్యారెట్స్ | 56,147 | - నిజామాబాద్ బిజినెస్ | |

### మాంసం ధరలు (రూ.)

| | | | |
|---|---|---|---|
| చికెన్ | ధరలు (కిలోకు) | డ్రెస్డ్ | 180 |
| | | లైవ్ | 160 |
| స్కిన్‌లెస్ | 240 | మటన్ | 750 |

### కూరగాయల ధరలు (రూ.)

| | హోల్‌సేల్ | రిటైల్ | | హోల్‌సేల్ | రిటైల్ |
|---|---|---|---|---|---|
| టమాట | 8 | 16 | గాజరుగడ్డ | 30 | 50 |
| బెండకాయ | 20 | 40 | పచ్చిమిర్చి | 30 | 50 |
| బీరకాయ | 10 | 20 | దోసకాయ | 20 | 40 |
| దొండకాయ | 12 | 24 | ఆలుగడ్డ | 15 | 30 |
| బీర్నిసుకాయ | 20 | 40 | గోబిగడ్డ | 10 | 20 |
| కాకరకాయ | 20 | 40 | గోబిపువ్వు | 25 | 50 |
| వంకాయ | 12 | 24 | బీట్‌రూట్ | 30 | 50 |
| పాలకూర | 40 | 60 | కరివేపాకు | 40 | 60 |
| మెంతికూర | 30 | 50 | చామగడ్డ | 30 | 50 |
| కొత్తిమీర | 30 | 50 | గోరుచిక్కుడు | 35 | 60 |
| పుదీనా | 50 | 70 | చిక్కుడుకాయ | 35 | 60 |
| క్యాప్సికం | 30 | 50 | | | |

- సుభాష్‌నగర్

### ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ మేళా

బోధన్‌టౌన్: బోధన్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే షకీల్ ఆమేర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ మేళాను ఆదివారం ప్రారంభించారు. ఈ నెల 26 వరకు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో స్లాట్ బుకింగ్ చేయనున్నట్లు బీఆర్ఎస్ నాయకులు వెల్లడించారు. ఎమ్మెల్యే తన సొంత ఖర్చులతో యువతకు డ్రైవింగ్ లైసెన్స్ అందిస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలోని యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఏఎంసీ చైర్మన్ వీఆర్ దే శాయ్, పట్టణ అధ్యక్షుడు రవీందర్ యాదవ్, మండల అధ్యక్షుడు నర్సన్న, సంజీవ్, గంగారాం ఉన్నారు.

### బీసీ సింహగర్జనకు బయలుదేరిన నాయకులు



నిజామాబాద్‌నాగారం : హైదరాబాద్‌లోని సరూర్‌నగర్ మైదానంలో జరిగిన బీసీ సింహగర్జన మహాసభలో పాల్గొనడానికి నిజామాబాద్ నుంచి ఆదివారం ఉదయం పెద్ద ఎత్తున బీసీ కుల సంఘాల నాయకులు తరలివెళ్లారు. బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నరాల సుధాకర్ మాట్లాడారు. చాకలి ఐలమ్మ స్ఫూర్తితో బీసీలందరు ఏకమై పోరాడుతామన్నారు. బుస్స ఆంజనేయులు, సత్యప్రకాష్, కరిపే రవీందర్, మాడవేడి వినోద్ కుమార్, దర్శనం దేవేందర్, చంద్రమోహన్, సురేందర్, సంజీవ్, లక్ష్మీనారాయణ, రాజు, రమేష్, తంగెళ్లపల్లి శ్రీనివాస్, లక్ష్మణాచారి, కోడూరి స్వామి ఉన్నారు.

### వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



**ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)**

| | |
|---|---|
| స్క్రీన్-1 | ఖుషి 10.20<br>మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి: 1.25,7.30<br>జవాన్(హిందీ): 4.20,10.30 |
| స్క్రీన్-2 | జవాన్(తెలుగు)-10.20,1.20,7.25<br>ఖుషి(తెలుగు)- 4.20,10.30 |
| స్క్రీన్-3 | జవాన్(హిందీ)- 10.10,1.30,7.40, 10.50<br>జవాన్(తెలుగు)- 4.40 |

**పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)**

| | |
|---|---|
| స్క్రీన్-1 | జవాన్(హిందీ)- 11.30,3.05,6.40, 10.15 |
| స్క్రీన్-2 | జవాన్(హిందీ)-10.30,5.40,9.15<br>జవాన్(తెలుగు)-2.05 |
| స్క్రీన్-3 | జవాన్(తెలుగు)- 11.05<br>ఖుషి(తెలుగు)- 2.40,6.05<br>మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి 9.30 |
| స్క్రీన్-4 | జవాన్(హిందీ)- 9.45<br>ది నున్-2(ఇంగ్లిష్)- 1.50,7.35<br>మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి 4.25<br>ఖుషి -10.10 |
| దేవి | ఖుషి |
| నటరాజ్ | జవాన్(హిందీ) |
| లలితామహల్ | మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి |
| విజయ్ | జైలర్ |